అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people



## రేపు వరంగల్‌కు కేటీఆర్

- వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ శిక్షణా తరగతులకు ఏర్పాట్లు

02

ఆదివారం, 21, జూన్ 2026 | సంపుటి : 03 | సంచిక : 130 | పేజీలు : 05 | వెల ₹5

సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ చిట్టీల వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు పరకాల పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉంటూ పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు, తమ విద్యా బాధ్యతలను పక్కనబెట్టి కేవలం ఆర్థిక లావాదేవీలపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.


**అక్షరదర్బార్, పరకాల**


## టీచర్ల చిట్టీల దందా!

### పాఠాలు వదిలేసి ప్రైవేటు సంపాదన

- పరకాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆర్థిక లావాదేవీలపై సర్వత్రా చర్చ

03





## భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రిలో గంటపాటు

# కరెంట్ కట్

### రోగుల ఇబ్బందులు

06

**అక్షర దర్బార్, భూపాలపల్లి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి ఒక గంట పాటు కరెంటు నిలిచిపోవడంతో ఎమర్జెన్సీ వార్డులోని రోగులు, వారి బంధువులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఆసుపత్రిలో అత్యవసర సమయాల్లో వాడుకోవడానికి జనరేటర్ ఉన్నప్పటికీ, రాత్రి వేళ దాన్ని ఆన్ చేసే సాంకేతిక సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులు అంధకారంలో మగ్గాల్సి వచ్చింది. ఆసుపత్రిలో ఒకే ఒక ఎలక్ట్రీషియన్ ఉండటం వల్ల ఈ సమస్య తలెత్తిందని బాధితులు ఆరోపించారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా.. ఒక వార్డులో కరెంటు పోయిన మాట వాస్తవమేనని, జనరేటర్ కనెక్షన్ లూజ్ కావడం వల్లే దాన్ని సరిచేసి ఆన్ చేయడానికి కొంత సమయం పట్టిందన్నారు.

02




**అక్షరదర్బార్, హనుమకొండ:**
రాష్ట్రంలో ముఖ్యమంత్రి డైరెక్షన్‌లోనే రూ.వేల కోట్ల ఇసుక దోపిడీ సాగుతోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం హనుమకొండలో పార్టీ నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ.. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ముంపు పేరుతో దాదాపు 70 కిలోమీటర్ల మేర ఇసుకను అడ్డగోలుగా తవ్వేస్తూ గోదావరికి గర్భశోకం మిగుల్చుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఆఫీస్ నుంచి వచ్చిన ఆదేశాలతోనే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ఈ దోపిడీని కొనసాగిస్తున్నారని, దీనిపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సీఎం డైరెక్షన్‌లో

# ఇసుక దోపిడీ

### మంత్రులు పొంగులేటి, సీతక్కల కనుసన్నల్లో అక్రమ తవ్వకాలు

03

టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

హనుమకొండలో 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ కార్యాలయం ప్రారంభం



## పవన్ అభిమాని ఇంటికి బండ్ల

- పెద్ద మనసు చాటుకున్న నిర్మాత గణేష్
- అరుదైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్‌కు రూ.5 లక్షల చెక్ అందజేత

అక్షర దర్బార్

# రేపు వరంగల్ కు కేటీఆర్

- వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ శిక్షణా తరగతులకు ఏర్పాట్లు

కాంగ్రెస్ వైఫల్యాలపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే అరూరి



అక్షరదర్బార్, హనుమకొండ: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి అన్నదాతలను గోస పెడుతోందని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ధ్వజమెత్తారు. శనివారం హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏ సభ్యుల శిక్షణ తరగతులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ నెల 22న సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన బీఎల్ఏలు, సభ్యత్వ నమోదు ప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు దాదాపు 2,500 మందితో నిర్వహించే ఒక రోజు శిక్షణా తరగతుల కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఘోరంగా మోసం చేస్తున్నారని అరూరి విమర్శించారు. "రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టారు, రైతు బీమాను బంద్ పెట్టారు, క్వింటాలుకు ఇస్తామన్న బోనస్ కాస్తా బోగస్ అయ్యింది. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే నాథుడే కరువయ్యాడు అని కాంగ్రెస్ సర్కార్ పై ఆయన మండిపడ్డారు.

### రైతును రాజును చేసిన మహనీయుడు కేసీఆర్

నాడు కేసీఆర్ పాలనలోనే నీళ్లు, నిధులు, నియామకాలు వచ్చాయని అరూరి రమేష్ గుర్తుచేశారు. మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో 42 వేల చెరువుల పూడికతీత పనులు చేపట్టామని, రైతుబంధు ద్వారా రూ.75 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. ప్రతి ఏటా జూన్, డిసెంబర్ నెలలు రాగానే పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ అయ్యేదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వినయభాస్కర్, నాగుర్ల వెంకటేశ్వర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## బోనస్ లేదు.. కొనుగోళ్లు లేవు..
# కాంగ్రెస్ పాలనంతా బోగసే

- రైతు భరోసా, బీమాను ఖతం చేసిన రేవంత్ సర్కార్
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట: అబద్ధపు మాటలు, బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతులకు దుఃఖాన్ని తప్ప మిగిల్చింది ఏమీ లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. శనివారం నర్సంపేట పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ అన్ని పంటలకు ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించి, ఇప్పుడు రేవంత్ రెడ్డి బోనస్ లేదని, పంటలు కొనమని చేతులెత్తేయడం రైతులను దారుణంగా మోసం చేయడమేనన్నారు. నాడు కేసీఆర్ ప్రభుత్వంలో రైతుబంధు, రైతుబీమా సక్రమంగా అందితే, నేడు ఇన్సూరెన్స్ కంపెనీలకు నిధులు చెల్లించక రైతుబీమా చెక్కులను నిలిపివేశారన్నారు. ముప్పై మూడు రకాల సన్న వరి రకాలను కేవలం ఏడు రకాలకే కుదించారని మండిపడ్డారు. కేంద్రం ఎంత కొనమంటే అంతే కొంటామని రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకుంటోందని ఆరోపించారు. జొన్నలు, మక్కలు కొనమని చేతులెత్తేసిన ఈ రైతు వ్యతిరేక నిర్ణయాన్ని కాంగ్రెస్ ఉపసంహరించుకుని అన్నదాతలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తక్కలపల్లి రవీందర్‌రావు, రాయుడి రవీందర్ రెడ్డి, నాడం శాంతి కుమార్ పాల్గొన్నారు.

# పవన్ అభిమాని ఇంటికి బండ్ల

- పెద్ద మనసు చాటుకున్న నిర్మాత గణేష్
- అరుదైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్‌కు రూ.5 లక్షల చెక్ అందజేత




అక్షరదర్బార్, హనుమకొండ: జన్యుపరమైన, అరుదైన వ్యాధితో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న హనుమకొండకు చెందిన 17 ఏళ్ల బాలుడు పొనుగోటి నిరంజన్ కుటుంబానికి ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కొండంత భరోసా ఇచ్చారు. శనివారం హనుమకొండలోని హనుమాన్ నగర్ కాలనీలో ఉన్న నిరంజన్ నివాసానికి బండ్ల గణేష్ స్వయంగా విచ్చేశారు. అనారోగ్యంతో ఉన్న బాలుడిని ఎంతో ఆప్యాయంగా పలకరించి, ధైర్యం చెప్పారు. నిరంజన్ తల్లిదండ్రులు రాంగోపాల్ చారి, మానసలతో మాట్లాడి బాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమ 'పరమేశ్వర ఆర్ట్స్ ప్రొడక్షన్' సంస్థ తరఫున రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, దానికి సంబంధించిన చెక్కును చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు.

– పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే..

ఈ సందర్భంగా నిర్మాత బండ్ల గణేష్ మీడియాతో మాట్లాడుతూ.. "నాకు దైవసమానులైన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల హనుమకొండకు వచ్చి తన వీరాభిమాని అయిన నిరంజన్‌ను పరామర్శించినప్పుడే ఈ బాబు పరిస్థితి నా దృష్టికి వచ్చింది. ఆ సమయంలో బాబు పక్కనే గబ్బర్ సింగ్ సినిమాలోని పవన్ కళ్యాణ్ ఫోటోను చూసి నా హృదయం చలించింది. పవన్ కళ్యాణ్ భక్తుడిగా, ఆయన చూపిన సేవా స్ఫూర్తితోనే నా వంతు ఉడతా భక్తిగా ఈ సహాయం చేయడానికి ముందుకు వచ్చాను. మేమంతా ఈ స్థాయిలో ఉన్నామంటే దానికి పవన్ కళ్యాణే కారణం" అని కొనియాడారు.

### ప్రత్యేకంగా ఈ రోజే రావడానికి కారణం అదే

ప్రస్తుతం తన కూతురి వివాహ పనుల్లో విపరీతమైన బిజీగా ఉన్నప్పటికీ, ప్రత్యేకంగా శనివారమే రావడానికి గల కారణాన్ని బండ్ల గణేష్ వివరించారు. ఈ రోజు నారా భువనేశ్వరి జన్మదినం కావడంతో, ఆ శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఈ సహాయాన్ని అందిస్తే తన హృదయానికి ఎంతో ఆనందం కలుగుతుందని భావించి వచ్చినట్లు చెప్పారు. ఈ రూ. 5 లక్షల మొత్తాన్ని తండ్రి పేరు మీద డిపాజిట్ చేసుకోమని చెప్పగా.. ఆ బాబు తనకు కారు కొనుక్కొని అందులో తిరగాలని ఉందని తన కోరికను బయటపెట్టాడని బండ్ల గణేష్ తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ములుగు జిల్లా కేంద్రంలో సివిల్ సప్లైస్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

అక్షర దర్బార్, ములుగు: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతీరోజు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సివిల్ సప్లైస్ అధికారులు సూచించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి టీజీఎంఎస్ పాఠశాల, టీజీఆర్ఎస్ బాలుర పాఠశాలలను సివిల్ సప్లైస్ సాంకేతిక నిపుణుడు షేక్ ఇర్ఫాన్, రిటైర్డ్ ఎస్ఐ పి. జంగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ ఎ. రాహులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవకి, టి. విజయేందర్ సమక్షంలో వంటశాలలను సందర్శించిన అధికారులు.. విద్యార్థులతో కలిసి కింద కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. అన్నం నాణ్యత, కూరల రుచి, వంట చేసే విధానంపై విద్యార్థులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్టాండ్లలో వసతులు కల్పించాలి

రేగొండ, చెల్పూర్, గణపురం బస్టాండ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షర దర్బార్, భూపాలపల్లి: భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని బస్ స్టేషన్లు, బస్టాండ్లలో మౌలిక వసతుల కల్పనకు సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని ఆర్టీసీ అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. శనివారం ఆయన నియోజకవర్గంలోని రేగొండ, చిట్యాల మండలాలు, చెల్పూర్ గ్రామాలలో నూతన బస్టాండ్ల ఏర్పాటు స్థలాలను, గణపురం, భూపాలపల్లి బస్ స్టేషన్ల అభివృద్ధి పనులను ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేగొండ బస్టాండ్ నిర్మాణానికి రూ. 3.7 కోట్లు, చెల్పూర్ బస్టాండ్‌కు రూ. 5 కోట్లు, గణపురం అభివృద్ధికి రూ. కోటి, చిట్యాల బస్టాండ్‌కు రూ. 30 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని, ఆర్టీసీకి అదనపు ఆదాయం వచ్చేలా కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాన్ని ప్రణాళికలో చేర్చాలన్నారు.

# సీఎం డైరెక్షన్‌లో ఇసుక దోపిడీ

## మంత్రులు పొంగులేటి, సీతక్కల కనుసన్నల్లో అక్రమ తవ్వకాలు

- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత
- హనుమకొండలో 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ కార్యాలయం ప్రారంభం



అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి డైరెక్షన్‌లోనే రూ.వేల కోట్ల ఇసుక దోపిడీ సాగుతోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం హనుమకొండలో పార్టీ నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ.. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ముంపు పేరుతో దాదాపు 70 కిలోమీటర్ల మేర ఇసుకను అడ్డగోలుగా తవ్వేస్తూ గోదావరికి గర్భశోకం మిగుల్చుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఆఫీస్ నుంచి వచ్చిన ఆదేశాలతోనే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ఈ దోపిడీని కొనసాగిస్తున్నారని, దీనిపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఏ రంగంలోనూ అభివృద్ధి లేదు..**

ఉమ్మడి వరంగల్ ఆగంకర్కషంగా ఆలోచించే అణిచివేసే ప్రభుత్వాలను ఎదురించి పోరాడిన చరిత్ర వరంగల్ జిల్లాకు ఉందని కవిత గుర్తుచేశారు. జయశంకర్ సార్, ప్రొఫెసర్ బియ్యల జనార్ధన్ రావు, వరవరరావు, వీరనారి రుద్రమదేవి లాంటి మహానుభావులు పుట్టిన ఈ గడ్డపై కొత్తగా ఏర్పాటైన తమ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరుగుతూ.. "ఉమ్మడి వరంగల్ జిల్లాను పూర్తిగా ఆగం చేశారు. ట్రై సిటీస్ (వరంగల్, హనుమకొండ, కాజీపేట)కు తెలంగాణ వచ్చాక ఒక్క కొత్త విద్యాసంస్థ రాలేదు. విద్యా, వైద్య రంగాలు కుప్పకూలాయి. ఎంజీఎం హాస్పిటల్‌ను ఒక జోక్‌గా మార్చేశారు. ముఖ్యమంత్రి తాను హిట్లర్‌లా భావిస్తూ 27 వేల స్కూళ్లను 4 వేలకు కుదిస్తానంటున్నారు. వరంగల్‌లో 23 స్కూళ్లు మూసేస్తున్నారు. మార్కెట్‌కు వస్తే రైతులు కాంగ్రెస్ నాయకులను తన్ని తరిమేసే పరిస్థితి ఉంది. మిల్లర్లు రైతులను దోచుకుంటుంటే.. ప్రభుత్వం మిల్లర్లను దోచుకుంటోంది" అని విమర్శించారు.

### పవన్ కళ్యాణ్‌ను 'పొలిటికల్ ఫ్యాక్టర్'గా చూడొద్దు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై కల్వకుంట్ల కవిత స్పందిస్తూ తెలంగాణ యువతకు కీలక సూచన చేశారు. "పవన్ కళ్యాణ్‌ను ఒక ఎంటర్‌టైన్‌మెంట్ ఫ్యాక్టర్‌గా చూడాలి తప్ప పొలిటికల్ ఫ్యాక్టర్‌గా చూడొద్దు. సినిమా యాక్టర్ల ముసుగులో వచ్చి గతంలో మన భాషను, యాసను, ప్రాంతాన్ని అవమానించింది వాళ్లే. సినిమాల్లో రౌడీలకు మన యాస పెట్టి అవమానిస్తే.. వారి ఆధిపత్యానికి వ్యతిరేకంగా మనం పోరాటం చేశామన్న చరిత్రను నేటి యువత తెలుసుకోవాలి. పవన్ కళ్యాణ్ సినిమాలు చేసుకోనివ్వండి, డ్యాన్స్‌లు చూసి ఎంజాయ్ చేద్దాం.. మన నైజం వల్లే వాళ్లకు కలెక్షన్స్ వస్తాయి. ఆయన ఇక్కడ సినిమాలు చేసుకుంటే సరే.. కానీ మా సెక్రటేరియట్ వైపు వస్తానంటే ఊరుకునేది లేదు" అని హెచ్చరించారు.



## చిట్యాల నూతన బస్టాండ్ త్వరలోనే ప్రారంభం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- గోడ నిర్మాణం, విద్యుత్, టాయిలెట్ల పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బస్టాండును త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ఆవరణను గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య మరియు రవాణా, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బస్టాండ్ ప్రారంభానికి అవసరమైన ప్రహరీ గోడ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, రంగులు వేయడం (కలరింగ్) మరియు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.




## వెయ్యి మంది విద్యార్థులతో సామూహిక యోగాసనాలు

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్: నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ప్రతీ ఒక్కరూ సంపూర్ణ శారీరక ఆరోగ్యంతో పాటు అద్భుతమైన మానసిక ప్రశాంతతను పొందవచ్చని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. లక్నేపల్లి గ్రామ పరిధిలోని బాలాజీ టెక్నో స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వెయ్యి మంది విద్యార్థులతో ఒకే వేదికపై సామూహిక యోగాసనాల కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ మాట్లాడుతూ.. యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక ప్రక్రియ అన్నారు. మన నాడీ వ్యవస్థ, మెదడు చురుకుగా ఉండేందుకు ప్రతీ ఒక్కరికీ ప్రాణాయామం ఎంతో అవసరమన్నారు. జూన్ ఇరవై ఒక్కటో తేదీన ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉంటుందని, అందుకే ప్రధాని సూచన మేరకు ఐక్యరాజ్యసమితి ఈ రోజును యోగా దినోత్సవంగా ప్రకటించిందని ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు యోగా నృత్యాలు, ప్రదర్శనలు చేశారు.

# టీచర్ల చిట్టీల దందా!

## పాఠాలు వదిలేసి ప్రైవేటు సంపాదన



### పరకాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆర్థిక లావాదేవీలపై సర్వత్రా చర్చ

అక్షరదర్బార్, పరకాల: సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ చిట్టీల వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు పరకాల పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉంటూ పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు, తమ విద్యా బాధ్యతలను పక్కనబెట్టి కేవలం ఆర్థిక లావాదేవీలపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఉపాధ్యాయులు గిరిగిరి, నెలవారీ చిట్టీలు నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఉమ్మడి జిల్లాలో ఓ ప్రభుత్వ టీచర్ ఇలాగే చిట్టీలు నిర్వహించి సస్పెండ్ అయిన ఘటన మరువకముందే పరకాలలో ఓ రిటైర్డ్ టీచర్ చిట్టీల డబ్బులు ఎగ్గొట్టాడని బాధితులు స్థానిక నేతలను ఆశ్రయించడం కలకలం రేపింది. కొందరు చిన్న వ్యాపారులకు అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నారని కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## చిన్నారులకు దుస్తుల పంపిణీ

**సర్పంచ్ భాషిక ఎల్లాస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస మహోత్సవం**

అక్షరదర్బార్, నడికూడ: నడికూడ మండలం ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కొత్త దుస్తుల పంపిణీ మరియు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ భాషిక ఎల్లాస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు దుస్తులను అందజేసి, పిల్లల చేత ఓనమాలు రాయించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే మెరుగైన సౌకర్యాలను గర్భిణులు, తల్లిదండ్రులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రీ-స్కూల్ విద్య ద్వారా చిన్నారులకు ఆటపాటలతో కూడిన నాణ్యమైన ప్రాథమిక విద్య లభిస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారంతో పాటు ఉడికించిన గుడ్లు, పాలను సక్రమంగా అందించడం ద్వారా పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగశ్రీ, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్, అంగన్‌వాడీ టీచర్ అనిత, కారోబార్ రామన్న పాల్గొన్నారు.



## పుట్ట మధు జోలికొస్తే సహించేది లేదు

అక్షర దర్బార్, కాళేశ్వరం: కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఆలయ పునర్నిర్మాణ నిధులపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కాళేశ్వరంలో శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మండల సీనియర్ నాయకుడు శ్రీపతి బాపు మాట్లాడుతూ.. తాము దేవస్థాన అభివృద్ధిని వ్యతిరేకించడం లేదని, అయితే ప్రభుత్వం వద్ద నిజంగా నిధులు ఉన్నాయనే నమ్మకం ప్రజలకు కలిగించడానికే ముందుగా జిల్లా కలెక్టర్ ఖాతాలో వంద కోట్లు జమ చేయాలని పుట్ట మధుకర్ సూచించారన్నారు. ధన్వాడ రోడ్డు పనులే పూర్తి చేయలేని మంత్రి శ్రీధర్ బాబు ఈ నిర్మాణాన్ని ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గీతాభాయ్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ఆలయ నిర్మాణం పూర్తికాకపోతే చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. పదవుల కోసం గతంలో పుట్ట మధుకర్ చుట్టూ తిరిగిన వారే ఇప్పుడు పార్టీలు మారి విమర్శలు చేయడం సిగ్గుచేటని, మాజీ ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో అంకరి ప్రకాష్, అడప సమ్మయ్య, ఆరుట్ల పవన్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో నర్సంపేటలో ఎమ్మెల్యే అరాచకం

- ఏజెన్సీ గిరిజనులపై కాంగ్రెస్ నాయకుల దాడులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తీవ్ర అరాచకాలు సృష్టిస్తున్నారని, ముప్పై ఏళ్ల నాటి రౌడీ సంస్కృతిని తెస్తూ ప్రశాంత వాతావరణంలో అలజడులు రేపుతున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. శనివారం నర్సంపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తన చుట్టూ ఉన్న కాంగ్రెస్ నాయకులను పోగేసుకుని వెళ్లి ఏజెన్సీ గిరిజన తండాలలో నివసిస్తున్న అమాయక గిరిజనులపై దాడులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. నియోజకవర్గంలో పోలీసుల రక్షణ లేనిదే ఎమ్మెల్యే పర్యటనలు సాగడం లేదని, పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌గా మారి దాడులను చూస్తూ ఊరుకుంటోందని ఆరోపించారు. ఇప్పటికైనా కక్షసాధింపులు పక్కనబెట్టి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.



## గుండ్ల సింగారంలో పేదల గుడిసెల కూల్చివేత దుర్మార్గం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- ఇళ్ల స్థలాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్య పోరాటాలకు సీపీఐ పిలుపు



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో నిరుపేదల గుడిసెలను అధికార యంత్రాంగం కూల్చివేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. శనివారం బాధితులను పరామర్శించిన ఆయన.. ఇళ్లు కోల్పోయిన అభాగ్యులకు న్యాయం జరిగే వరకు సీపీఐ సంపూర్ణంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భూకబ్జాదారులపై చర్యలు తీసుకోకుండా పేద ప్రజలపై ప్రతాపం చూపడం అన్యాయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మరియు దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారం కోసం వామపక్షాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. పేదలకు ఇండ్ల పట్టాలు సాధించే వరకు తమ ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు మరియు బాధిత కాలనీవాసులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ దుర్మార్గం

- గాంధీభవన్‌లో సత్యాగ్రహ దీక్ష
- ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై మండిపడిన కాంగ్రెస్ నేత డాక్టర్ మడికొండ శ్రీను

అక్షరదర్బార్, పరకాల: కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మినాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల సంఘం ఏకపక్షంగా తిరస్కరించడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో భారీ సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర కమిటీ చైర్మన్ సిద్ధేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జాతీయ చైర్మన్ సునీల్ తన్వార్, ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మద్దతు తెలిపారు. ఈ దీక్షలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం వ్యవహార శైలి ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చట్టపరమైన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.




## పరకాలలో ఎమ్మెల్యే రేవూరి దిష్టిబొమ్మ దహనం

- సేవా కార్యక్రమాల్లో రాజకీయం తగదు
- బీఆర్ఎస్ నేత కొక్కిరాల రాకేష్ రావు

పరకాల, అక్షర దర్బార్: వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. బీఆర్ఎస్ నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు ఆధ్వర్యంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాకేష్ రావు మాట్లాడుతూ.. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత, విద్య, ఉచిత వైద్యం, సామాజిక సంక్షేమం కోసం పార్టీలకతీతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను రాజకీయ కోణంలో విమర్శించడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులుగా ఉండి ఇలాంటి మంచి పనులను ప్రోత్సహించాల్సింది పోయి, బురదజల్లడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, ఎమ్మెల్సీ పోచంపల్లికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి, నాయకులు బొచ్చు బాబురావు, ఫౌండేషన్ మద్దతుదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## విలువల విద్యా ప్రదాత

- డాక్టర్ వేములపల్లి సుబ్బారావు
- ఘనంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ జన్మదిన వేడుకలు



నర్సంపేట, అక్షర దర్బార్: ప్రముఖ విద్యావేత్త, గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు జన్మదిన వేడుకలను శనివారం నర్సంపేటలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫిట్నెస్ గ్రూప్ సభ్యులు, పాఠశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. చదువుపై అపారమైన మక్కువతో పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఆదర్శమూర్తి డాక్టర్ సుబ్బారావు అని కొనియాడారు. సమాజంలో విలువలతో కూడిన విద్యను అందించడమే ధ్యేయంగా అనేక విద్యాసంస్థలను స్థాపించి, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన విద్యా ఋషి ఆయనని ప్రశంసించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల గుండెల్లో అజాతశత్రువుగా నిలిచిన సుబ్బారావు నేతృత్వంలో పనిచేయడం తమకు ఆత్మసంతృప్తిని ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్, విద్యాసంస్థల డైరెక్టర్లు విశ్వా, గిరగాని రాహుల్ వర్మ, శ్రీరామ్ కిరణ్, హింగే రాజు, కుండె సురేష్, హెచ్ఆర్ బికాస్, ఫిట్నెస్ గ్రూప్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో కారుణ్య నియామకాలు చేపట్టకుంటే నిరవధిక దీక్ష

**సింగరేణి కార్మికుల సమస్యలపై ధ్వజమెత్తిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కల్వకుంట్ల కవిత**



అక్షర దర్బార్, భూపాలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నెల రోజుల్లోగా మెడికల్ బోర్డు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న 1200 మంది కార్మికులను అన్‌ఫిట్ చేసి వారి వారసులకు కారుణ్య నియామక ఉద్యోగాలు ఇవ్వాలని, లేనిపక్షంలో జూలై ఇరవై నుండి గాంధేయ మార్గంలో నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. సింగరేణిలో బొగ్గు బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె భూపాలపల్లి ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. కేటీకే 5వ గని వద్ద గేట్ మీటింగ్‌కు వెళ్తున్న కవితను సింగరేణి భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. గత ముప్పై నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకుండా కార్మికులను ముప్పుతిప్పలు పెడుతున్నారన్నారు. గనుల్లో కార్మికులకు మంచినీరు, గాలి వంటి కనీస వసతులు లేవని, నాసిరకం డిటోనేటర్ల సరఫరా వల్లే ఇటీవల కేటీకే 5వ గనిలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని ఆరోపించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఒక ఐఏఎస్ అధికారి కలిసి వంద ఎకరాల అటవీ భూమిని కాజేయాలని చూస్తే సుప్రీంకోర్టు అడ్డుకుందని, ప్రస్తుత ఎమ్మెల్యే కూడా అదే బాటలో నడుస్తూ నియోజకవర్గాన్ని సత్తెనాశనం చేస్తున్నాడని మండిపడ్డారు. ఈ పర్యటనలో మాజీ ఎమ్మెల్యే బోడ జనార్ధన్, నాయకులు నరేష్ నేత, రియాజ్ అహ్మద్, మల్లేష్, నరసన్న పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- ₹2.5 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

నర్సంపేట, అక్షర దర్బార్: లంబాడ జాతిని ఎస్టీ జాబితాలో చేర్చి, వారి సామాజిక అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని ఇప్పల్ తండా, ఏనుగుల తండా, కొండసముద్రం తండాలతో పాటు మరో పది గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు ₹2.5 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ భవనానికి ఇప్పల్ తండాలో ఆయన భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 50 ఏళ్లుగా గ్రామాలు, తండాల పురోభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. నియోజకవర్గంలో ఈ ఏడాది ఐదు సబ్‌స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని, అందులో భాగంగానే ఇప్పల్ తండాలో పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో లంబాడాలకు కల్పించిన ఎస్టీ రిజర్వేషన్ల వల్లే నేడు ఆ జాతిలో రాజకీయ చైతన్యం, ఉన్నత విద్యా ఉద్యోగ అవకాశాలు లభించాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీకి గిరిజనులు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### ఇటుకాలపల్లిలో మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన

**మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో ₹10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘం భవనానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**



# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- భూపాలపల్లిలో బీఆర్ఎస్ ధర్నా
- యాప్ రద్దు చేయాలని గండ్ర వెంకటరమణారెడ్డి, రాకేష్ రెడ్డి డిమాండ్

అక్షర దర్బార్, భూపాలపల్లి: రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ప్రతి గింజ కొంటామని, బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు కేంద్రం కొంటేనే కొంటామని చెప్పి రైతులను దళారుల చేతికి అప్పగిస్తున్నారని మండిపడ్డారు. యూరియా సరఫరా సక్రమంగా చేయకుండా రైతులను రోడ్లపై నిలబెట్టారని, చదువురాని రైతులకు యూరియా యాప్ తేవడం శాపంగా మారిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి కరెంట్ కష్టాలను గుర్తుచేస్తూ కరెంట్ కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం పూర్తిస్థాయిలో కొని, 24 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

- డాక్టర్ వి. సుబ్బారావు
- గీతాంజలి విద్యాసంస్థల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

నర్సంపేట, అక్షర దర్బార్: నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను భాగం చేసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. సుబ్బారావు అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని గీతాంజలి పాఠశాల, మహేశ్వరంలోని శివాని విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ప్రిన్సిపాల్స్ రాహుల్, రాజేష్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి చైర్మన్ డాక్టర్ వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా యోగాసనాలు వేసి విద్యార్థులలో నూతనోత్తేజాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో మానవులు యంత్రాలుగా జీవిస్తూ, మానసిక ప్రశాంతతకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడిని అధిగమించి, శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పొందడానికి యోగా తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎంతోమంది ప్రముఖులు తమ దినచర్యను యోగాతోనే ప్రారంభిస్తూ విజయం సాధిస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు సదానందం బాపూజీ, ప్రిన్సిపల్స్ ఎం. రాజేష్, రాహుల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## హత్యాయత్నం కేసులో నిందితుడి రిమాండ్

- డబ్బుల గొడవతో కారులోనే కత్తితో దాడి
- త్రుటిలో తప్పించుకున్న డ్రైవర్

శాయంపేట, అక్షర దర్బార్: ఆర్థిక లావాదేవీల గొడవతో ఒక వ్యక్తిపై కత్తితో ప్రాణాంతక దాడికి పాల్పడిన నిందితుడిని శాయంపేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై జె. పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌లోని చింతల్ ప్రాంతానికి చెందిన ఎండీ పర్వీజ్ ఖాన్ డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. మూడు నెలల క్రితం అతడు తన టీవీఎస్ జూపిటర్ స్కూటీ ని తాకట్టు పెట్టి, అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖలీల్ వద్ద ₹30,000 అప్పుగా తీసుకున్నాడు. నెలకు ₹3,000 చొప్పున వడ్డీని సక్రమంగానే చెల్లిస్తున్నాడు. అయితే, ఖలీల్ అకస్మాత్తుగా పర్వీజ్ ఇంటికి వచ్చి అసలు డబ్బు మొత్తం ఇప్పుడే కావాలంటూ గొడవ చేసి, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేశాడు. డబ్బులు సర్దడం కోసం పర్వీజ్ తన స్నేహితుడైన గుడి రాజు (భూపాలపల్లి) వద్దకు వెళ్తానని చెప్పగా, నమ్మకం లేని ఖలీల్ కూడా అతనితో కలిసి మారుతి వెంచర్ కారులో బయలుదేరాడు. భూపాలపల్లిలో రాజును కలవగా ప్రస్తుతానికి డబ్బు సర్దుబాటు కాలేదు. దీంతో ఆగ్రహానికి గురైన ఖలీల్, తిరిగి వస్తుండగా పర్వీజ్‌ను హతమార్చాలని పథకం వేశాడు. శాయంపేట మండలం మాందారిపేట ఎక్స్ రోడ్డు వద్దకు రాగానే, కారు నడుపుతున్న పర్వీజ్‌పై ఖలీల్ పదునైన కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో పర్వీజ్ దవడ, ఎడమ భుజంపై తీవ్ర రక్తగాయాలయ్యాయి. గమనించిన ఒక స్థానికుడు అక్కడికి రావడంతో ఖలీల్ పారిపోయాడు. క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.



## విద్యుత్ షాక్‌తో రెండు పశువుల మృతి

- బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- బండి శ్రీనివాస్

భూపాలపల్లి, అక్షర దర్బార్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని గొర్లవీడు గ్రామం శివారులో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. మేతకు వెళ్లిన పశువులపై అకస్మాత్తుగా విద్యుత్ వైర్లు తెగిపడటంతో రెండు పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి. గ్రామానికి చెందిన దోమల రవికి చెందిన సుమారు లక్ష రూపాయల విలువైన కాడెద్దు, నూకల ఓదెలుకు చెందిన లక్ష రూపాయల విలువైన ఆవు ఈ ప్రమాదంలో మరణించాయి. చేతికందిన పశువులు మృతి చెందడంతో బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. కాగా, నష్టపోయిన రైతులకు విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, నాయకులు కొనుపుల సదయ్య, బంగారి శంకర్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రిలో గంటపాటు



# కరెంట్ కట్

### రోగుల ఇబ్బందులు

**అక్షర దర్బార్, భూపాలపల్లి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి ఒక గంట పాటు కరెంటు నిలిచిపోవడంతో ఎమర్జెన్సీ వార్డులోని రోగులు, వారి బంధువులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఆసుపత్రిలో అత్యవసర సమయాల్లో వాడుకోవడానికి జనరేటర్ ఉన్నప్పటికీ, రాత్రి వేళ దాన్ని ఆన్ చేసే సాంకేతిక సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులు అంధకారంలో మగ్గాల్సి వచ్చింది. ఆసుపత్రిలో ఒకే ఒక ఎలక్ట్రీషియన్ ఉండటం వల్ల ఈ సమస్య తలెత్తిందని బాధితులు ఆరోపించారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరిండెంట్ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా.. ఒక వార్డులో కరెంటు పోయిన మాట వాస్తవమేనని, జనరేటర్ కనెక్షన్ లూజ్ కావడం వల్లే దాన్ని సరిచేసి ఆన్ చేయడానికి కొంత సమయం పట్టిందన్నారు. మరో ఎలక్ట్రీషియన్ పోస్టు భర్తీ కోసం జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




## 'ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ'పై బీఎల్‌ఓలకు శిక్షణ

- ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం విధులు నిర్వహించాలి
- తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్

శాయంపేట, అక్షర దర్బార్: మండల రైతు వేదిక భవనంలో శనివారం బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి బీఎల్‌ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలను పక్కాగా పరిశీలించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ శిక్షణలో డీఎల్‌ఎంటీలు ఎన్. తిరుపతి, ఎం. రామయ్య, గిర్దావర్ చిమన్ నాయక్, ఆపరేటర్ ఎ. రాజేష్‌లతో పాటు బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో ముందస్తు యోగా దినోత్సవం

దుగ్గొండి, అక్షర దర్బార్: మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చేసిన యోగాసనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల చైర్మన్ రవి, డైరెక్టర్ బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ రవి మాట్లాడుతూ.. 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం – మానసిక ప్రశాంతత' కోసం యోగా ఎంతో అవసరమన్నారు. సమాజంలో ఆస్తులతో పాటు ఆయుష్షును కూడా పెంచుకోవాలంటే ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల మానసిక ఎదుగుదలకు ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మణికంఠ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

